క్లుప్తంగా

ఎరువుల గోదాముల తనిఖీ



ఎరువుల వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్

ఇందల్వాయి: నల్లవెల్లి, ఇందల్వాయి సొసైటీల్లోని ఎరువుల గోదాములను తహసీల్దార్ వెంకట్‌రావు, ఏవో శ్రీకాంత్ శనివారం తనిఖీ చేశారు. ఎరువుల నిలువలు, అమ్మకాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కొనుగోలుపై నగదు రసీదులు ఇవ్వాలని, అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలను రైతులకు తెలిసేలా గోదాము బయట ప్రదర్శించాలని, అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించవద్దని సిబ్బందికి సూచించారు. రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని ముందస్తుగా ఎరువులు స్టాక్ పెట్టుకోవడం వల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడుతుందని అన్నారు. చైర్మన్‌లు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈవో రమాకాంత్ తదితరులు ఉన్నారు.

ఆరుబయట నిద్రించేవారు జాగ్రత్తగా ఉండాలి



పెద్ద వాల్గోట్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎస్సై

సిరికొండ: వేసవి నేపథ్యంలో ఇళ్లకు తాళం వేయకుండా ఆరుబయట నిద్రించేవారు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. పెద్ద వాల్గోట్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులతో కలిసి శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదరి నర్సారెడ్డి రాంరెడ్డి, లియాకత్ అలీ, సురేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న సొసైటీ చైర్మన్

సిరికొండ: మండల కేంద్రంలోని సొసైటీలో జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ గంగాధర్, తూంపల్లిలో సొసైటీ చైర్మన్ రాములు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి నర్సయ్య రైతులకు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైస్ చైర్మన్లు నర్సయ్య, అబ్బాస్, సీఈవోలు గిరిరాజ్, దేవిలాల్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.


కొనసాగుతున్న ఫుట్‌బాల్ టోర్నీ



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని ఉమెన్స్ కళాశాలలో కొనసాగుతున్న ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ టోర్నమెంట్ శనివారం కొనసాగింది. ఈ టోర్నీ డాక్టర్ కవితారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. మెదక్, సంగారెడ్డి జట్ల మధ్య పోటీ జరిగింది. కోచ్ నాగరాజు పర్యవేక్షణలో పోటీలు జరుగుతున్నాయి.

వైద్యులను నియమించాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లిలో ఉన్న బీడీల దవాఖానలో మెడికల్ ఆఫీసర్, వైద్యులు లేకపోవడంతో బీడీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేబర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. బీడీల దవాఖానలో వెంటనే వైద్యులను నియమించాలని కోరుతూ వెల్ఫేర్ కమిషనర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

నైపుణ్యం పెంచడానికి ప్రత్యేక తరగతులు

వర్ని(మోస్రా): సాంకేతిక, అధునాతన పద్ధతుల్లో విద్య అందించడానికి వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మోస్రా ఎంఈవో నాగనాథ్ వెల్లడించారు. నేటి నుంచి ఐదు రోజులపాటు జరుగు శిక్షణ తరగతులను శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆయన ప్రారంభించారు. డ్రాయింగ్, డాన్స్, పాటల ద్వారా బోధన చేయనున్నట్లు తెలిపారు. హెచ్ఎం బాలాజీరావు, ఉపాధ్యాయులు దివాకర్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

- పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్
- జిల్లాకు జాతీయస్థాయి అవార్డు రావడంపై హర్షం



తోట రాజశేఖర్‌ను సన్మానిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

నిజామాబాద్‌నాగారం: జిల్లా రెడ్ క్రాస్ సేవలు అందరికి చేరువై ప్రశంసలు అందుకుంటోందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. జిల్లాకు చెందిన రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్‌కు జాతీయస్థాయి అవార్డు దక్కడం అభినందనీయమని అన్నారు. జిల్లాకు విచ్చేసిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను తోట రాజశేఖర్ నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్‌క్రాస్ ద్వారా అందుతున్న సేవలను రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. రెడ్‌క్రాస్‌కు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. విద్యుత్ శాఖలో ఏడీఈ గా ఉంటూ అటు సేవా రంగంలోనూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ జిల్లా రెడ్ క్రాస్ సేవలను మరింత పెంచాలని అన్నారు. అనంతరం రాజశేఖర్‌ను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఈజీ రాంభూపాల్, నాయకులు రామ్మూర్తి గోపి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి కరిపె రవీందర్, సభ్యులు ఎడ్ల నాగరాజ్, దయాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి ఆశీర్వాదం అందించిన పండితులు

నిజామాబాద్‌అర్బన్: పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ వివాహ దినోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ జ్యోషి మధుసూదన్ శర్మ బుగ్వేద ఘనపాటి వారికి ఆశీర్వాదాలు అందించారు. కుటుంబీకులు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో టీపీసీసీ అధ్యక్షుడి పూజలు



నగరంలోని పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహేశ్‌కుమార్ గౌడ్ దంపతులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని పలు ఆలయాల్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ దంపతులు వివాహ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ ఆలయం, గోల్ హనుమాన్ మందిరంలో మహేశ్‌కుమార్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి అర్చకుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంతకు ముందు ఆలయల్లోని ప్రధాన అర్చకులు టీపీసీసీ అధ్యక్షుడికి పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన నాయకులు

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ వివాహ దినోత్సవం సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకుడు సయ్యద్ ఖైసర్, నాయకులు నరేందర్ సింగ్ కలిసి శుభాకాంక్షలు తలిపారు. పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడికి వివాహ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మనం సైతం.. దేశం కోసం ర్యాలీ

ఖలీల్‌వాడీ: పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైనికుల ఘన విజయాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఈ నెల 19న నిర్వహించే 'మనం సైతం దేశం కోసం' ర్యాలీని నిర్వహించనున్నట్లు సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ జిల్లా కన్వీనర్, సీనియర్ న్యాయవాది జీవీ కృపాకర్‌రెడ్డి తెలిపారు. ర్యాలీకి సంబంధించిన గోడప్రతులను నిజామాబాద్ బార్ అసోసియేషన్ హాల్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తూ, భారత్‌పై ఉసిగొల్పుతోందని ఆయన అన్నారు. పహల్గాంలో భారతీయుల మృతికి ప్రతీకారంగా భారత సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందన్నారు. ఈ నేపథ్యంలో 19న నిర్వహించే ర్యాలీ సాయంత్రం నాలుగున్నర గంటలకు నగరంలోని ఛత్రపతి శివాజీ చౌక్ నుంచి గాంధీ చౌక్ వరకు కొనసాగుతుందని అన్నారు. ర్యాలీని న్యాయవాదులు, వైద్యులు, విద్యార్థులు, యువత, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు జగన్మోహన్ గౌడ్, ఆశ నారాయణ, మహమ్మద్ ఖాసీమ్, పడిగల వెంకటేశ్, ఎర్రం విఘ్నేశ్, బిట్ల రవి, పిల్లి శ్రీకాంత్, ప్రకాశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో చైర్‌పర్సన్

మోపాల్: సీబీఎస్ఈ పదోతరగతి ఫలితాల్లో ప్రెసిడెన్సీ విద్యార్థులు జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబర్చారని పాఠశాల చైర్‌పర్సన్ నల్ల శమంత రెడ్డి తెలిపారు. ఈమేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మోపాల్ మండల కేంద్ర శివారులోని పాఠశాలలో శనివారం అభినందించారు. పాఠశాలకు చెందిన తుమ్మల సాయిచరణ్ రెడ్డి 490 మార్కులు సాధించి నార్త్ తెలంగాణలోనే టాప్ స్కోరర్‌గా నిలిచారని పేర్కొన్నారు. మొత్తం 24 మంది విద్యార్థులు 90శాతానికిపైగా మార్కులు సాధించారని అన్నారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల కారణమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

హైపర్ టెన్షన్‌పై నిర్లక్ష్యం తగదు



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: హైపర్ టెన్షన్‌పై నిర్లక్ష్యం తగదని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు సురేశ్‌రాజు, కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ రావు అన్నారు. హైపర్ టెన్షన్ పై అవగాహన కోసం నగరంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం 2కె రన్ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎల్లమ్మ గుట్ట చౌరస్తా నుంచి పులాంగ్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ రావు మాట్లాడుతూ.. సరైన సమయంలో వైద్యుల సూచన మేరకు మందులు వాడితే ఆరోగ్యంగా ఉంటామన్నారు. గతంలో 60 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ వ్యాధి బారిన వాడే పరిస్థితులు ఉండేవని ప్రస్తుత పరిస్థితుల్లో 30 ఏళ్ల లోపు వారికి ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధిపై నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు సూచనలు పాటించాలన్నారు. వ్యాధికి గురైన వారు మందుల వాడకంలో, ఆహారపు అలవాట్లపై నిర్లక్ష్యం వహిస్తే గుండెపోటు, పక్షవాతం లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. ర్యాలీలో వైద్యులు అవిన్ సనార్, శ్రీకృష్ణ ఆదిత్య, అజయ్ కుమార్, విశ్వనాథ్ పాటిల్, మనోజ్, యజ్ఞ, స్వామి, వినయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



రుద్రూర్: అంబం(ఆర్)లో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై రుద్రూర్ ఎస్సై సాయన్న అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. యువకులు బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీ, వ్యక్తిగత సమాచారం చెప్పవద్దన్నారు. ఆదివారం రుద్రూర్‌లో ట్రాఫిక్ రూల్స్‌పై పెద్ద ఎత్తున ర్యాలీ ఉంటుందని ద్విచక్ర వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు ఆర్.గంగారాం, ఆర్.సాయిలు, లింగం, హెడ్ కానిస్టేబుల్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలను తప్పకుండా చేయించాలి



మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ అంజయ్య

బాల్కొండ: రైతులు భూసార పరీక్షలను తప్పకుండా చేయించాలని 'రైతు ముంగిట శాస్త్రవేత్తలు' ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ అంజయ్య అన్నారు. శనివారం మెండోరా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూసార పరీక్షలు చేపట్టడం ద్వారా ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు. వేల్పూర్ ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, ఏవో వైష్ణవ్, ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, శాస్త్రవేత్తలు అమల, రాజుకుమార్, వెటర్నరీ వైద్యుడు గౌతంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎల్ జయరాం నాయక్, టి విజయ్ కుమార్

నిజామాబాద్ అర్బన్: జిల్లా ప్రత్యేక ఉపాధ్యాయుల అసోసియేషన్ (ఎస్ఈటీఏ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రతినిధులు శనివారం తెలిపారు. ఎస్ఈటీఏ జిల్లా అధ్యక్షుడిగా ఎల్ జయరాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా టి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ విశ్వనాథ్, కార్యదర్శిగా బి ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా డాక్టర్ రేణుక, కోశాధికారిగా ఎం మురళి, కార్యవర్గ సభ్యులుగా కె రామకృష్ణ, ఎస్‌ఏ ప్రియవాణి, కె గౌతమి, పి రజిత, బి మధుకర్ సేన, ఎన్ మానస, జి గంగామణి, హెచ్ విజీల ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.

మోతాదుకు మించి ఎరువులు వినియోగించొద్దు



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

పెర్కిట్(ఆర్మూర్): రైతులు మోతాదుకు మించి ఎరువులను వినియోగించవద్దని ఆలూర్ తహసీల్దార్ రమేశ్, ఏవో రాంబాబు సూచించారు. ఆలూర్ సొసైటీ గోదామును అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీలర్లు పాస్ పద్ధతి ద్వారా అధికారులు నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. ఆలూర్ గోదాంలో 80.2 మెట్రిక్ టన్నుల యూరియా, 102 మెట్రిక్ టన్నుల డీఏపీ, 14.15 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 38.6 మెట్రిక్ టన్నుల ఎస్‌పీకే నిలువలున్నట్లు అధికారులు గుర్తించారు. సొసైటీ చైర్మన్ తంబూర్ శ్రీనివాస్, ఎంపీడీవో గంగాధర్, ఏడీఏ విజయలక్ష్మి, సీఈవో మల్లేష్, ఏఈవో వసుదాం, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు రాజేంద్రప్రసాద్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రానికి చెందిన వైద్యుడు బొద్దుల రాజేంద్రప్రసాద్ విస్సా హెల్త్ ఎక్స్ రాష్ట్రస్థాయి పురస్కారం అందుకోవడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు సభ్యులు శనివారం సందీప్ గార్డెన్స్ లో ఘనంగా సన్మానించారు. తమ క్లబ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి పురస్కారం రావడం అభినందనీయమని క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి అన్నారు. తనకు వచ్చిన అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఇరుకుల వీరేశం, పి లక్ష్మీనారాయణ, కరిపె రవీందర్, అంకం రాజేందర్, పి రాఘవేందర్, ఇరుమల శివలింగం, చింతల గంగాదాస్, బి గురుప్రసాద్, రామకృష్ణ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, పి శ్రీనివాస్, ప్రశాంత్, విజయానంద్, రవీంద్రనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



ఇందల్వాయిలో మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలో 37 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను శనివారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అనంత్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఇళ్ల నిర్మాణాలు కూడా సజావుగా జరిగేలా చూస్తామని అన్నారు. ఇళ్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, జీపీ కార్యదర్శి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



ధర్పల్లిలో మార్కింగ్ చేసిన అధికారులు, నాయకులు

ధర్పల్లి: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు శనివారం మార్కింగ్ చేశారు. ప్రభుత్వ సూచనల మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి విడుదలవారీగా ప్రభుత్వం అందించే డబ్బులు పొందాలని లబ్ధిదారులకు అధికారులు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యమానికి వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలి



గడ్కోల్‌లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న రామకృష్ణ

సిరికొండ: ఆత్మీయ భరోసా సాధనకు వ్యవసాయ కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. సిరికొండ మండలం గడ్కోల్‌లో ఉపాధి హామీ కూలీలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమిలేని వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి ఏడాదిన్నర కావస్తున్న ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. ఆత్మీయ భరోసా సాధనకు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తహసీల్ కార్యాలయాల ముట్టడి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రమేశ్, దామోదర్, సాయారెడ్డి, రమేశ్, లింబాద్రి, కిశోర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌గగన్‌కు దళిత రత్న అవార్డు



దళిత రత్న అవార్డు అందుకుంటున్న రాజ్‌గగన్

నిజామాబాద్‌అర్బన్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు తిప్రిక రాజ్‌గగన్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ ఇటుక రాజు అవార్డును రాజ్‌గగన్‌కు అందజేశారు. దళితుల అభివృద్ధికి చేసిన కృషి, వివిధ సేవా కార్యక్రమాలకు గాను అవార్డు లభించిందని రాజ్‌గగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మల్లని శివ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ఖలీల్‌వాడి: నగరంలోని దుబ్బా చౌక్‌లో పోలీసు కళా బృందం సభ్యులు ప్రజలకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై గంగాధర్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,400	వెండి(కిలో)	1,01,500
22 క్యారెట్స్	88,985		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	60	80
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	80	మామిడికాయ	40	60

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సింగిల్(తెలుగు)-1.30, 7.30

లెవన్(తెలుగు-2డీ)-4.40, 10.30

స్క్రీన్-2 సింగిల్(తెలుగు)-11.00,4.30,10.30

హిట్(తెలుగు)-1.30, 7.20

స్క్రీన్-3 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు2డీ)-10.20, 4.30, 7.30

మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్ 2డీ)-1.30, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.10, 4.25, 10.40

సింగిల్(తెలుగు)-1.40, 7.55

స్క్రీన్-2 డెవిల్స్ డబుల్ నెక్స్‌ట్ లెవెల్(తెలుగు)-11.15, 10.50

లవ్‌లీ-(3డీ తెలుగు)-2.05

సింగిల్(తెలుగు)-4.35

మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-7.20

స్క్రీన్-3 లెవన్(తెలుగు)-11.40

శుభం(తెలుగు)-2.35, 8.05 -23(తెలుగు)-5.15

ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-10.45

స్క్రీన్-4 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-11.20, 1.50, 7.35

హిట్(తెలుగు)-4.20, 10.05

లలితామహల్ ఎలెవెన్(తెలుగు) దేవి సింగిల్

నటరాజ్ జగదేకవీరుడు అతిలోకసుందరి

విజయ్ హిట్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899